క్లుప్తంగా

రేషన్ బియ్యం పట్టివేత

ఊట్కూరు: మండలంలోని గాంధీనగర్ వీధిలో మంగళవారం 4.50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్ రెడ్డి పట్టుకున్నారు. వివరాలిలా.. మక్తల్ పట్టణానికి చెందిన వెంకటేష్ తన కూలీలతో ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని ఆటోలో మక్తల్‌కు తరలిస్తుండగా గ్రామస్తుల సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మద్దూరు: వర్షకాలం సీజన్ కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ జయరాములు, ఎంపీఓ రామన్న ప్రజలకు సూచించారు. మంగళవారం మండలంలోని నిడ్జింతలో కమ్యూనిటీ ప్లాంటేషన్, మిషన్‌భగీరథ నీటి సరఫరా, ఫీవర్‌సర్వేను పరిశీలించారు. ఈ మేరకు.. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీఏ మురళి, ఎఫ్‌ఏ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అలరించిన నృత్యాలు



నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లి జెడ్పీ స్కూల్‌తోపాటు ప్రాథమిక పాఠశాల చిన్నారులు మంగళవారం చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాలైన చక్కటి వేశాధారణతో దేశభక్తి, దైవభక్తి పాటలకు నృత్యాలు చేశారు. అదేవిధంగా పలువురు పాడిన పాటలు అలరించాయి. అంతకుముందు నిర్వహించిన కార్యక్రమంలో జీహెచ్‌ఎం అనురాధ, పీఎస్ హెచ్‌ఎం బీమేశ్వరీ మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఏ స్థాయికి వెళ్లిన కన్న తల్లిదండ్రులు, గురువులను మర్చిపోవద్దని, పుట్టిన ఊరికి సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకన్న సేవలో ‘పేట’ మహిళలు



నారాయణపేట రూరల్: పట్టణానికి చెందిన జ్యోత్స్న గ్రూప్ సభ్యులు దాదాపు 15మంది మహిళలు గతవారం రోజులుగా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో పలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. ఏడాదిలో ఒకసారి స్వామివారి సేవా చేపట్టాలనే సంకల్పంతో స్లాట్‌బుక్ చేసుకుని వెళ్లినట్లు ఆమె తెలిపారు. సోనాలి, శ్యామల, స్వప్న, నందిన, ప్రమీళ, రాధ, రజిత, రేణుక, రోహిణి, సీతల్, వాణిశ్రీ, వనమాల పాల్గొన్నారు.

మంచు లక్ష్మిని కలిసిన యువకులు



మరికల్: కొల్లంపల్లి వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని సినీతార మంచులక్ష్మి తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌కు వెళ్తుండగా మంగళవారం మండలంలోని యువకులు ఆమెను కలిశారు. ఆమె యువకులతో మాట్లాడుతూ.. సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ యువత ముందుకు సాగాలన్నారు. మంచులక్ష్మిని కలిసిన వారిలో రఘు, కుర్మయ్య, రఘుపత్తిరెడ్డి, రఘు ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూర్: నూతనంగా వచ్చిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చోరీకి గురయిన సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి మంగళవారం బాధితుడికి అప్పగించినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. మండలంలోని దేవరపల్లికి చెందిన వినోద్ గతేడాది ఆగస్టు 10వ తేదీన ఆత్మకూర్‌కు బైక్‌పై వస్తుండగా సెల్‌ఫోన్ పడిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ ఆచూకీ కనుక్కొని రికవరీ చేసి అప్పగించినట్లు తెలిపారు.

ఇబ్బందులు రానీయం

ఆత్మకూర్: మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ నాగరాజు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో తాగునీటి సరఫరా అయ్యే పైపులైన్ పాడవడంతో లీకేజీలను గుర్తించి కొత్త పైపులైన్ వేయించారు. చైర్‌పర్సన్ గాయత్రి పనులను పర్యవేక్షించారు.

అద్దె భవనంలో అవస్థలు

- నిరుపయోగంగా నూతన భవనం
- మన ఊరు మన బడిలో రూ. 47 లక్షల నిధులు
- కాంట్రాక్టర్‌కు అందని బిల్లులు
- కలెక్టర్ ప్రత్యేక నిధులతో పనులు



నిరుపయోగంగా కొత్త భవనం



వెంటిలేషన్ లేని అద్దె భవనంలో తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు

దామరగిద్ద: కొత్త భవనం ఉన్న మౌళిక వసతులు లేక మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు అద్దె భవనంలో అసౌకర్యాల మధ్య అవస్థలు పడుతు విద్యనభ్యశిస్తున్న దుస్థితి నెలకొంది. దామరగిద్దలోని జీపీఎస్ పాఠశాల శిథిలావస్తకు చేరడంతో మనఊరు– మన బడి ద్వారా రెండంతస్తు భవనంతో నాలుగు గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 47 లక్షల నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ గ్రౌండ్ ఫ్లోర్ వరకు రూఫ్ లేవల్ పనులు చేపట్టి బిల్లులు మంజూరు కాకా పోగా.. పనులు మధ్యలో వదిలి పెట్టారు. దీంతో అప్పటి కలెక్టర్ కోయ శ్రీహర్ష తన ప్రత్యేక నిధుల నుంచి రూ. 7.21లక్షల నిధులు కేటాయించగా గ్రౌండ్ ఫ్లోర్ పెండింగ్‌లో ఉన్న గదుల గోడలు, ఫ్లోరింగ్, తలపులు కిటికీలు స్లైప్స్, పేయింటింగ్ వంటి పనులు పూర్తి చేయించారు. ఇటీవల ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం సైతం చేయించిన మౌళిక వసతులు లేని కొత్త భవనం నిరుపయోగంగా మారింది.

అద్దెభవనంలో అవస్థలు..

కొత్త భవనం ఉపయోగంలోకి రాకపోవడంతో గత ఏడాదిన్నర కాలంగా అద్దె భవనంలో విద్యార్థులు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. సరైన గాలి, వెలుతురు లేని రేకుల షెడ్ కలిగిన అద్దె భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. నాలుగు గదులలో 225 మంది విద్యార్థులు నలుగురు, ఉపాధ్యాయులు, ఓ ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంతో ఆఫీస్ గదిని సైతం రేకుల షెడ్‌లోనే కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు గదులు సరిపడక పోవడంతో చెట్లకింద ఆరుబయట కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. త్వరగా కొత్త భవనంలో మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల నిర్మాణం, కిచెన్ షెడ్, ప్రహరీ వంటి సదుపాయలను ఏర్పాటుచేసి ఉపయోగంలోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బిల్లులు అందలేదు..



పాఠశాల నాలుగు గదులు నిర్మాణానికి రూ. 47లక్షలతో టెండర్ వేసి పనులు చేపట్టాను. సొంత నిధులుతో రూఫ్ లెవల్ వరకు పనులు చేసి బిల్లులు అందక పోగా పనులు నిలిపివేశారు. అప్పటి కలెక్టర్ కోయ శ్రీ హర్ష చొరవతో రూ. 7.21 లక్షలు మంజూరు చేయగా గోడలు, ఫ్లోరింగ్ ఇతర పెండింగ్ పనులు చేపట్టి ఎమ్మెల్యేచే ప్రారంభోత్సవం చేశాం. ఇంకా రూ. 11లక్షలు అందాల్సి ఉంది.

– కోడ్లి శరణప్ప, కాంట్రాక్టర్

ఉపయోగంలోకి తేవాలి..



అద్దె భవనంలో నిత్యం అవస్థల మధ్య బోధన కొనసాగిస్తున్నాం. 225 విద్యార్థులు కేవలం నాలుగు గదుల్లో ఐదు తరగతలు నిర్వహిస్తున్నాం. విద్యార్థులు గాలి వెలుతురు సరిగా లేక పోవడంతో మధ్యాహ్నం తరగతులను ఆరు బయట చెట్ల కింద బోధిస్తున్నాం. ఎంపీపీ, ఎంపీడీఓలకు విన్నవించాం.

– అలవేలు మంగ, హెచ్‌ఎం దామరగిద్ద

మౌళిక వసతులు తమ పరిధిలో లేవు

మౌళిక వసతులు మనఊరు–మన బడి నిధులతో మంజూరు కాలేదు. మరుగుదొడ్లు పంచాయతీరాజ్, ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో మంజూరు చేయాలి. అవి మా పరిధిలో లేవు కలెక్టర్ చొరవతో రెండు గదులు భవన నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రారంభించారు. కాంట్రాక్టర్ చేపట్టిన పనులకు ఇంకా రూ.11 లక్షల బిల్లులు రికార్డు చేశాం.

– రఘునందన్, ఏఈ, మనఊరు– మనబడి

నాటిన మొక్కలను సంరక్షించాలి



మక్తల్‌లో మొక్కలు నాటుతన్న మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిలరెడ్డి



కృష్ణాలో..

మరికల్: నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ఉపాధిహామీ సిబ్బంది తీసుకోవాలని ఎంపీడీఓ పావని, ప్రత్యేక అధికారి శ్రీశైలం అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అప్పంపల్లిలో మంగళవారం కోయిల్‌సాగర్ లింక్ కెనాల్, రహదారుల ఇరువైపుల మొక్కలను నాటారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుడంటంతో గ్రామానికి కేటాయించిన మొక్కలను నాటాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రతి ఒక్కరూ నాటి మొక్కలు నాటి వాటిని బతికించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిలరెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో కేజీబీవీ పాఠశాలలో ఆమె మొక్కలు నాటి నీరు పోశారు. పాఠశాలలో మొక్కలు నాటడం ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాలని కోరారు. కమిషనర్ బోగేశ్వర్, మల్లికార్జున్ , ప్రిన్సిపాల్ రాధిక, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని కస్తుర్బా పాఠశాల ఆవరణలో మంగళవారం ఎంపీడీఓ జానయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, రోడ్ల పక్కన మొక్కలు నాటి నీరు పోశారు. అదేవిధంగా మొక్కలు నాటడంతో మానవాళికి కలిగే ప్రయోజనాలు, వాటి ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ తమతమ ఇంటి పరిసరాల్లో తప్పని సరిగా మొక్కలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీఓ విజయలక్ష్మీ, ఆ పాఠశాల ఎస్ఓ శాలిని, ఉపాధ్యాయులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించండి

నారాయణపేట రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ పార్క్ ఎదురుగా అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న ధర్నా నాల్గవరోజు కొనసాగింది. కార్యక్రమంలో గోపాల్, దస్తప్ప, ప్రసన్న, కృష్ణవేణి, శివకుమార్, మమత, సునీత, లలిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన మొహర్రం



మద్దూరులో నెలకొల్పిన పీర్లు

మద్దూరు: త్యాగాలకు ప్రతీక అయిన మొహర్రం మండలంలో ప్రారంభమయింది. మొహర్రం నెలలో నెలవంక కనిపించడంతో పీర్లు పెట్టెలను శుభ్రం చేసి మసీదులలో పీర్లను కొలువుదీర్చుతున్నారు. సోమవారం రాత్రి అన్ని మసీదుల్లో పీర్లను నెలకొల్పినారు. పీర్ల పండుగ రావడంతో రాత్రి వేళల్లో అందరూ అలయ్ ఆడుతూ మహిళలు బొడ్డెమ్మలతో సంతోషంగా గడుపుతున్నారు. హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునేది కావడంతో సాయంత్రం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో దాదాపు పది మసీదుల్లో పీర్లను ఉంచారు. శుక్రవారం రాత్రి సవారీ, శనివారం రాత్రి అబ్బసలీ, ఆదివారం రాత్రి కాశీం సావ్, సోమవారం భారయిమామ్, మంగళవారం హుసేన్‌సావ్ సావారీలు, బుధవారం నిమజ్జనానికి తరలనున్నట్లు ఆయా మసీద్ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆర్టీసీ డిపో ఎదుట పీడీఎస్‌యూ ధర్నా



ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: విద్యాసంస్థల వేళలకు సరిపడా బస్సులను నడిపించడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పేట డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు.. జిల్లా సహ కార్యదర్శి గౌస్, వెంకటేష్ మాట్లాడుతూ.. కోటకొండ రహదారి పనులు జరుగుతున్నాయనే కారణంతో భూనేడ్, తిర్మలాపూర్ రెగ్యూలర్ సర్వీసులను నిలిపివేశారని వాపోయారు. అదేవిధంగా పగిడిమారి, జలాల్‌పూర్‌లకు సమయానికి సరిపడా బస్సులు నడిపించాలని కోరారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకోవాలని, డీఎం మొండి వైఖరి విడనాడకపోతే డిపో భారీ ఆందోళన చేపడుతున్నట్లు హెచ్చరించారు. అనంతరం డీఎం లక్ష్మిసుధకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మహేష్, మహిపాల్, లక్ష్మణ్, ప్రవీణ నవీన్, వెంకటేష్, ప్రసాద్, అనిల్, రాజు, సుశాంత్ పాల్గొన్నారు.

సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

నారాయణపేట రూరల్: ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి హాజరయ్యేందుకు మహబూబ్‌నగర్ పట్టణానికి మంగళవారం హాజరైన సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే చిట్టెం పరిపర్ణికారెడ్డి స్వాగతం పలికారు. హెలీప్యాడ్‌కు చేరుకున్న సీఎంను శాలువాతో సన్మానించి ఆమె బొకె అందజేశారు. ఈ సందర్భంగా అమెతో కొంత సమయం ముచ్చటిస్తు ముందుకు కదిలారు.

ఏఎస్‌ఐ2 గా చంద్రశేఖర్ గౌడ్

మాగనూర్: మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌కు ఏఎస్‌ఐ2గా చంద్రశేఖర్‌గౌడ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గోపాల్‌పేట పోలీస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన ఏఎస్‌ఐగా పదోన్నతి పొంది బదిలీపై స్థానిక పోలీస్టేన్‌కు వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని శాంతి భద్రతలు కాపాడానికి కృషి చేస్తాన్నారు.

అమ్మ బైలెల్లి నాదో..



మాగనూర్‌లో..

మరికల్: అమ్మ బైలెల్లి నాదో.. తల్లి బైలెల్లి నాదో అంటూ మండల కేంద్రంలో గ్రామస్తులు మంగళవారం ఆటపాటల పోతురాజుల వేషాధారణాలతో కనుల పండవగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. ముందుగా అమ్మవారికి అంబలి నైవేద్యంగా సమర్పించిన తర్వాత సాయంత్రం పోచమ్మ బోనాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు.

మాగనూర్: సకాలంలో వర్షాలు సమవృద్ధిగా పడాలని గ్రామస్తులు మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ పొలాల వద్ద ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనం నైవేద్యంగా సమర్పించారు. ప్రతి సంవత్సరం వర్షకాలం ప్రారంభమైన సందర్భంగా ఇక్కడ గంప జాతర నిర్వహించడం అనావాయితీగా వస్తుందని గ్రామపెద్దలు తెలిపారు. ఈ మేరకు.. గ్రామస్తుల అమ్మవారికి కోళ్లను బలిచి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఉప సర్పంచ్ సుధా, మాజీ ఎంపీపీ శ్యామలమ్మ పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. హన్మన్‌పల్లిలో కుర్వకులస్తుల ఆధ్వర్యంలో భక్తులు ఉరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం బోనాలు పోతురాజుతో ఉరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవైద్యాలను సమర్పించారు.



మరికల్‌లో బోనాల ఊరేగింపు

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



పేటలో తహసీల్దార్ రాణాప్రతాప్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు



ధన్వాడలో..

నారాయణపేట రూరల్: కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాయిబన్న మాట్లాడతూ.. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని, రైతు బరోసా కింద ఎకరాకు రూ.15వేలు పెట్టుబడి సాయం ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వెంకటయ్య, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్, శివప్ప, కృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

ధన్వాడ: కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జట్రం గోవర్ధన్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి వినతి పేరుతో మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సింధుజాకు రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద ఖరీఫ్ రబీ కలుపుకుని రూ.15వేలు ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు రాంచంద్రయ్య, బాలస్వామి, బాల్‌రాజు, మల్లప్ప, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు విజయవంతం చేయాలి

ధన్వాడ: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనంలో ఈ నెల 11న నిర్వహించనున్న జిల్లా సదస్సు విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి బాలరాజు అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీఎంఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు, రాష్ట్ర అధ్యక్షుడు బాల్‌రాజు పాల్గొంటరాని ఇందులో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనల్సిందిగా కోరారు. కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలుక బాలరాజు, రాంచంద్రయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, రాములు, వెంకటయ్య ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట రూరల్: ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వాహనదారులకు మంగళవారం సాయంత్రం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంబర్‌ప్లేట్ లేకపోతే సదరు వాహనాలను క్రైమ్ చేయడానికి వాడుతున్నారని గుర్తించాల్సి వస్తుందన్నారు. నిబంధనల ప్రకారమే నంబర్‌ప్లేట్ ఏర్పాటు చేయాలని, ఇష్టారీతిగా ఉండొద్దని సూచించారు. వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటుబెల్టును తప్పనిసరిగా ఉపయోగించాలని, అవి మన ప్రాణాలను కాపాడుతాయన్నారు. అతివేగం ఎంతో ప్రమాదకరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్య నేరమన్నారు. ఇష్టారితిగా పార్కింగ్ చేయొద్దని, ఇతర వాహనాలకు ఆటంకం కలిగిస్తే ఫైన్ కట్టాల్సి వస్తుందన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఆత్మకూర్: మహిళాసంఘాల సభ్యులు సంఘాల ద్వారా రుణాలు పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని కమిషనర్ నాగరాజు, శ్రీనిధి రీజనల్ మేనేజరు ఆనంద్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శ్రీనిధిపై సమీక్ష నిర్వహించారు. సంఘాల సభ్యులు శ్రీనిధి ద్వారా రుణాలు పొంది వ్యాపారపరంగా రాణించే విధంగా కృషి చేయాలని సూచించారు. తీసుకున్న రుణాలను గడువులోపు తిరిగి చెల్లించాలని సూచించారు.

బాలికల పాఠశాలపై అలసత్వం తగదు

అమరచింత: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తరగతి గదులపై కప్పులు పెచ్చులూడుతున్న సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను మంగళవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ఆకస్మికంగా సందర్శించి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడేళ్లుగా పాఠశాల వరండా పైకప్పులతో పాటు తరగతి గదుల పైకప్పులు పెచ్చులూడి పడుతున్నాయని తెలిపారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని, వాటిని తొలగించకపోవడంతో విష పురుగులు సంచరిస్తున్నాయన్నారు. మన ఊరు–మన బడి ద్వారా అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం వెంటనే నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాలికల పాఠశాల సమస్యలను పరిష్కరించక పోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాము, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం సమస్యలపై పోరాటాలు చేస్తాం



మద్దూరులో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు



ఊట్కూరులో ..

మద్దూరు: మండల కేంద్రంలోని వివేకానంద స్వామి విగ్రహం వద్ద ఏబీవీపీ, బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భరత్, రఘు, నర్సింహులు, సాయిలు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని మంగళవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానంద చౌరస్తాలో ఏబీవీపీ నాయకులు అరుణ్, బాలాంజనేయులు కలిసి పతాకాన్ని ఎగరవేశారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ సంఘం ముందుంటుందని వారు అన్నారు. నందకిశోర్, మధు, అభిషేక్, నరేష్, కార్తీక్, శివ పాల్గొన్నారు.

ధన్వాడ: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బస్టాండ్ వద్ద మండల నాయకులు రవికుమార్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. హిందువాహిని జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, బాలరాజు, నవీన్, శివ, శ్రీహరి, భాను, సాయి, కురుమూర్తి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఊట్కూర్‌లో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఊట్కూరు: కొల్లాపూర్ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం గురునాథ్, ఉపాధ్యాయురాలు అరుంధతికి మంగళవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు గత 14 ఏండ్లు గ్రామంలో విద్యాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని గ్రామస్తులు కొనియాడారు. అనంతరం శాలువా పూలమాలతో సన్మానించారు. నోడల్ అధికారి సురేష్, గ్రామస్తులు సత్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, భీంరెడ్డి, ఎల్లప్ప, భీమకవి, అనంతయ్యగౌడ్, అనంతరాములుగౌడ్, నారాయణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తి పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సునిత, సంతోష్ కుమార్, విశ్వనాథ్, కవితను విద్యార్థులు శాలువాతో సత్కరించారు. తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లి జెడ్పీస్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టిన అనురాధ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన భీమేశ్వరీలను మంగళవారం ఘనంగా సన్మానించారు. స్థానిక పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి, శ్రీహంసవాహిని స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్‌కుమార్ వేర్వేరుగా శాలువాతో సన్మానించి బోకే అందించి అభినందలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీ రవిప్రకాష్, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.